## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:287 | సోమవారం మే 18, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ ఆర్డినెన్స్ జారీ



దిల్లీ: సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆర్డినెన్స్ జారీ చేశారు. దీంతో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య ప్రస్తుతం ఉన్న 34 నుంచి 38కి (ప్రధాన న్యాయమూర్తితో కలిపి) పెరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఇటీవల భేటీ అయిన కేంద్ర మంత్రివర్గం న్యాయమూర్తుల సంఖ్య పెంపు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఇందుకు అనుగుణంగా బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. పేజి 2లో ▶

## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ ఆర్డినెన్స్ జారీ



దిల్లీ: సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆర్డినెన్స్ జారీ చేశారు. దీంతో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య ప్రస్తుతం ఉన్న 34 నుంచి 38కి పెరిగింది. పేజి 2లో ▶

## జూన్ 12 నుంచి వితంతువులకు కొత్త పింఛన్లు: మంత్రి అచ్చెన్నాయుడు



ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుఅన్నారు. శ్రీకాకుళం జిల్లా నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా జూన్ 12 నుంచి వితంతువులకు కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పేజి 2లో ▶

## కరీంనగర్ సింహగర్జన సభ@25..

కేటీఆర్ ప్రత్యేక పోస్ట్




# రైతు సంక్షేమంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

### రుణమాఫీ, సాగునీటి విడుదల, ధాన్యం కొనుగోళ్లపై కీలక ఆదేశాలు

- రైతు రుణమాఫీ అమలుపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- సాగునీటి విడుదలపై అధికారులకు కీలక ఆదేశాలు
- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు
- తేమ శాతం పేరుతో రైతులను వేధించొద్దని స్పష్టం
- గన్నీ బ్యాగులు, లారీలను ముందుగానే సిద్ధం చేయాలని సూచన
- రైతుల ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాలు
- వ్యవసాయ శాఖ, సాగునీటి శాఖ అధికారులతో సీఎం సమావేశం
- రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు



తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో వ్యవసాయ శాఖ, సాగునీటి శాఖ, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ అమలు పురోగతి, సాగునీటి విడుదల పరిస్థితి, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై విస్తృతంగా చర్చించారు. రుణమాఫీకి అర్హులైన ప్రతి రైతుకు పారదర్శకంగా లబ్ధి చేకూరేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ఎక్కడైనా సాంకేతిక సమస్యలు లేదా బ్యాంకింగ్ ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

### ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వద్దు

రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు గంటల తరబడి వేచి ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని చెప్పారు. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టరాదని, అవసరమైన గన్నీ బ్యాగులు, లారీలను ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు.

2లో..

## రెండు రోజులు WFH, కార్ పూలింగ్..

### ఇంధన పొదుపునకు ఢిల్లీ చర్యలు



మిగతాది 2లో

పశ్చిమాసియాలో సంక్షోభం నెలకొన్న వేళ ఇంధన వాడకాన్ని తగ్గించాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

## కాంగ్రెస్ ఆఫీసులో దొంగతనం చేసి.. ‘లవ్‌యూ’ అని నోట్ రాసి..!


మిగతాది 2లో

## ధాన్యం కొనుగోళ్లకు ప్రతి పైసా కేంద్రానిదే: కిషన్‌రెడ్డి


మిగతాది 2లో

## హైకోర్టు ఆదేశాలతో పాస్‌పోర్ట్ అప్పగించిన మాజీమంత్రి విడదల రజని


మిగతాది 2లో

## మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు

### కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని కుటుంబంతో కలిసి దర్శించిన మంత్రి

- మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హోంమంత్రి అనిత హెచ్చరిక
- కూటమి ప్రభుత్వంలో మహిళల భద్రత మరింత పెరిగిందని వ్యాఖ్య
- ఫోరెన్సిక్ వ్యవస్థ బలోపేతంతో వేగంగా ఆధారాల సేకరణ
- నిందితులకు కఠిన శిక్షలు పడుతున్నాయని మంత్రి వెల్లడి



కాణిపాకం: మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామిని కుటుంబ సభ్యులతో ఆదివారం దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ‘వైకాపా ప్రభుత్వంతో పోలిస్తే కూటమి ప్రభుత్వంలో మహిళల భద్రత ఎంతో పెరిగింది. ఫోరెన్సిక్ వ్యవస్థను బలోపేతం చేయడంతో సంఘటన జరిగిన కొద్ది గంటల్లోనే అక్కడికి చేరుకుని తగిన ఆధారాలను సేకరిస్తున్నారు. ఫలితంగా నిందితులకు కఠిన శిక్షలు పడుతున్నాయి. పోక్సో కేసుల్లో నిందితులకు మూడు నెలల్లోనే శిక్ష పడుతోంది. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం. వైకాపా నాయకులు ఆరోపిస్తున్నట్లు ఎవరిపై కక్షపూరిత చర్యలకు పాల్పడటం లేదు. కూటమి ప్రభుత్వ హయాంలో కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి: కేటీఆర్

- కేంద్రమంత్రి బండి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని కేటీఆర్ డిమాండ్
- హైదరాబాద్ ఎల్బీనగర్‌లో ‘నా బూత్- నా భవిష్యత్తు’ కార్యక్రమంలో వ్యాఖ్యలు
- బాలికకు అన్యాయం జరిగితే ప్రభుత్వం స్పందించలేదని ఆరోపణ
- కాంగ్రెస్, భాజపా కలిసి అన్యాయం చేయాలని చూశాయని విమర్శ
- బాలికకు న్యాయం కోసం పోరాడింది బీఆర్ఎస్ పార్టీయేనని వ్యాఖ్య
- బీఆర్ఎస్, అనుబంధ సంఘాల పోరాటంతోనే న్యాయం దిశగా చర్యలని పేర్కొన్న కేటీఆర్
- ‘బేటీ పడావో.. బేటీ బచావో’ నినాదాలతో మాత్రమే సరిపోదని విమర్శ


మిగతాది 2లో

# సంపాదకీయం

## మన పొదుపు DNA పోతోంది!

పశ్చిమాసియాలో యుద్ధం జరగడమేమిటి? మనకు తిప్పలు రావడమేమిటి? అని ప్రశ్నించుకుంటే ఈ పరిస్థితికి మన రాజకీయ పార్టీలే ప్రధాన కారణం అన్న సమాధానం లభిస్తోంది. ఒకప్పుడు దేశంలో కరువు కాటకాలు ఏర్పడినా ప్రజలు ఆకలి చావులకు గురికాకుండా పని కల్పించడం ద్వారా ప్రభుత్వాలు ఆదుకునేవి. ఇప్పటిలా ఉచిత పథకాల ద్వారా ప్రజలను సోమరిపోతులను చేయలేదు.

ఒకవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు వినిమయతత్వం పెంచడం వల్ల మానవ వనరులు నిర్వీర్యమయ్యాయి. దీంతో పనులు దొరకని పరిస్థితి నుంచి పనిచేసే వాళు దొరకని పరిస్థితికి చేరుకున్నాం.సూపర్ బజార్లకు వెళ్లిన వాళ్లు అవసరానికి మించి కొనేలా ప్యాకేజింగ్ చేస్తున్నారు. ఆహారాన్ని కూడా దుబారా చేస్తున్నాం. స్విగ్గీ, జొమాటో వంటి డోర్ డెలివరీ వ్యవస్థలు వచ్చిన తర్వాత అవసరానికి మించి ఆర్డర్లు పెడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఆర్డర్లు ఇంటికి చేరేసరికి మనసు మార్చుకొని వచ్చిన వాటిని పక్కన పడేస్తున్నారు.గతంలో ముఖ్యమంత్రులు సాధారణ ప్రజలవలె ప్రయాణికుల విమానాల్లో వెళ్లేవారు. ఇప్పుడు ప్రత్యేక విమానాలను వాడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మంత్రులు, అధికారులు వారాంతం వచ్చిందంటే చాలు హైదరాబాద్‌లో వాలిపోతున్నారు. ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కోసం అమరావతి, హైదరాబాద్, బెంగళూరులో ప్రత్యేకంగా భద్రతా సిబ్బంది ఉంటున్నారు. ఇలా చెప్పుకొంటూ పోతే ప్రభుత్వాలలో దుబారాకు అంతే ఉండదు.తెలంగాణలో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని లారీల్లోకి ఎక్కించడానికి హమాలీలు లభించడం లేదు. గతంలో ఉత్తరాది రాష్ట్రాల నుంచి హమాలీ పనులు చేసే వాళ్లు వచ్చేవారు. వాస్తవ పరిస్థితి ఇది కాగా, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం గురించి గొప్పగా చెబుతోంది. ఉపాధి లభించనప్పుడే కదా ఉపాధికి హామీ ఉండాలి? పని ఉన్నా చేయడానికి మనుషులే దొరకనప్పుడు ఉపాధికి హామీ ఏమిటి?ఒకప్పుడు ప్రపంచ దేశాల పరిణామాలతో సంబంధం లేకుండా తలెత్తుకొని జీవించిన దేశం మనది. ఒకవైపు అభివృద్ధి చెందామని చెబుతూనే మరో వైపు అంతులేని సంక్షేమ పథకాలు దేనికి? ఈ రెండింటిలో ఏది నిజం? ఏది అవసరం?'గడ్డు పరిస్థితులు ఎదురుకాబోతున్నాయి. ప్రజలంతా పొదుపు పాటించాలి. చమురు వాడకం తగ్గించాలి. బంగారం కొనుగోళ్లు నిలిపివేయాలి' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రకటనతో గల్లీ నుంచి ఢిల్లీ వరకు నేతలంతా ఇప్పుడు పొదుపు మంత్రం జపిస్తున్నారు. ప్రధాని నుంచి ముఖ్యమంత్రుల వరకు తమ వాహన శ్రేణుల సంఖ్యను తగ్గించుకున్నారు. పొదుపు వైపు ప్రజలను మళ్లించడానికి ఇటువంటి చర్యలు ఉపయోగపడవచ్చునుగానీ దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించగలవా? దేశ స్వావలంబన ఎండమావిగానే మిగిలిపోతుందా? అనే ప్రశ్నలకు మాత్రం సమాధానం లభించదు. భారతీయుల డీఎన్ఏలో పొదుపు అంతర్భాగంగా ఉండేది. పొదుపు చేసుకోవడంతోపాటు కష్టపడి పనిచేయడం భారతీయుల లక్షణం. ఈ రెండు లక్షణాలే మన బలం కూడా! ప్రపంచీకరణ పుణ్యమా అని ఇప్పుడు వీటికి మనం దూరమయ్యాం. కేంద్ర, రాష్ట్రాల పాలకులు పోటీ పడి మరీ ప్రజలను వినిమయతత్వంలోకి నెట్టారు. దీంతో అప్పుచేసి పప్పు కూడు తినడానికి ప్రజలు అలవాటుపడ్డారు. తోటి వాడు తొడ కోసుకుంటే తాను మెడ కోసుకునేలా చేశారు. ఫలితంగా ఇప్పుడు మళ్లీ పొదుపు చేయండి మహాప్రభో అని ప్రజలకు చెప్పాల్సిన పరిస్థితి. పశ్చిమాసియాలో యుద్ధం జరగడమేమిటి? మనకు తిప్పలు రావడమేమిటి? అని ప్రశ్నించుకుంటే ఈ పరిస్థితికి మన రాజకీయ పార్టీలే ప్రధాన కారణం అన్న సమాధానం లభిస్తోంది. ఒకప్పుడు దేశంలో కరువు కాటకాలు ఏర్పడినా ప్రజలు ఆకలి చావులకు గురికాకుండా పని కల్పించడం ద్వారా ప్రభుత్వాలు ఆదుకునేవి. ఇప్పటిలా ఉచిత పథకాల ద్వారా ప్రజలను సోమరిపోతులను చేయలేదు. అప్పు చేయడాన్ని అవమానంగా భావించిన ప్రజలకు... అప్పు చేయడం నిత్యావసరంగా మార్చిన ఘనత రాజకీయ పార్టీలది కాదా? కన్స్యూమరిజంను ఫ్యాషన్‌గా మార్చింది ఎవరు?సంక్షేమ పథకాల పేరిట ప్రభుత్వాలు, మితిమీరిన వినిమయతత్వంతో ప్రజలు అప్పులపాలు అవడానికి పాలకులు కారణం కాదా? కూలీనాలీ చేసుకునే వారి చేతిలో కూడా రెండేసి సెల్‌ఫోన్లు అవసరమా? ఆ పరిస్థితి ఎందుకొచ్చింది? జీవన ప్రమాణాలు పెరగడమంటే అప్పు చేసి పప్పు కూడు తినడమా? నిజంగా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి ఉంటే సంక్షేమ పథకాల అవసరమేమిటి? ఉత్పాదక వ్యయం నుంచి అనుత్పాదక వ్యయంవైపు దేశంతో పాటు ప్రజలూ మళ్లడం వికాసం అవుతుందా? నిజంగా దేశం అభివృద్ధి చెంది ఉంటే మన రూపాయి విలువ నానాటికీ ఎందుకు పతనమవుతోంది? ఎగుమతులు పెంచుకోకుండా విచ్చలవిడిగా దిగుమతులను ప్రోత్సహించడం ఏమిటి? ప్రభుత్వాలతో పాటు ప్రజలు కూడా రేపటి గురించి ఆలోచించకుండా అప్పులు చేయడం ఏమిటి? నిజమైన ధనవంతుడు ఎవరు అంటే అప్పులేని వాడని ఒకప్పుడు చెప్పుకొనేవారు. ఇప్పుడు ఎంత ఎక్కువ అప్పు చేస్తే అంత గొప్ప అన్న భావనను వ్యాపింపజేశారు. ప్రభుత్వాలు కూడా లక్షల కోట్ల అప్పులు చేస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయడం ఏమిటో తెలియదు. ప్రభుత్వాలతోపాటు ప్రజలు కూడా విలాసాలకు అలవాటుపడేలా చేసింది ఎవరు? సంపాదనలో, సామర్థ్యంలో పోటీ ఉండాలి కానీ అప్పులు చేయడంలో పోటీ

## బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి భక్తుల తాకిడి

మొగల్తూరు మే 17 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్





పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలోని ప్రసిద్ధి గాంచిన శ్రీ శ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ పరిసర ప్రాంతాలతో పాటు రాష్ట్ర నలుమూలలు నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకున్నారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, మహిళలు కొబ్బరికాయలు సమర్పించి అమ్మవారికి పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తాగునీరు, ప్రసాదాల పంపిణీ వంటి ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా పోలీసులు, భద్రతా చర్యలు చేపట్టి దర్శనాలు సజావుగా జరిగేలా పర్యవేక్షించారు.
అమ్మవారి ఆశీస్సులతో గ్రామంలో శాంతి, సుభిక్షాలు నెలకొనాలని భక్తులు ప్రార్థించారు.

## కాంగ్రెస్ ఆఫీసులో దొంగతనం చేసి.. 'లవ్‌యూ' అని నోట్ రాసి..!

మొదటిపేజీ తరువాయి

ఛత్తీస్‌గఢ్ లోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. అక్కడ ఏర్పాటు చేసిన డజన్ల కొద్ది స్టీల్ ట్యాప్‌లు చోరీకి గురయ్యాయి. అయితే, దొంగతనానికి పాల్పడిన వారు నోట్ రాసిమరీ వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. సుర్గుజా జిల్లాలోని అంబికాపుర్‌లో ఉన్న కాంగ్రెస్ కార్యాలయంలో ఈ ఘటన జరిగింది. దొంగలు దాదాపు 73 ట్యాప్‌లు ఎత్తుకెళ్లారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఇదే క్రమంలో చోరీ చేసిన వారు నేలపై ఉన్న దుమ్ము మీద 'లవ్ యూ' అని రాసి వెళ్లినట్లు వెల్లడించారు. డ్రగ్స్‌కు బానిసైన వారు ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బాలకృష్ణ పాఠక్ అనుమానం వ్యక్తం చేశారు. ఈ కార్యాలయంలో దొంగతనం జరగడం ఇది మూడోసారని తెలిపారు. దొంగలు నోట్ రాసిమరీ వెళ్లారంటే.. శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని స్పష్టమవుతోందన్నారు. ఈ సందర్భంగా పోలీసుల పనితీరును ఆయన పశ్నించారు. పార్టీ నేతల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన అంబికాపుర్ పోలీసులు ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.

## హైకోర్టు ఆదేశాలతో పాస్‌పోర్ట్ అప్పగించిన మాజీమంత్రి విడదల రజని

మొదటిపేజీ తరువాయి

నరసరావుపేట: హైకోర్టు ఆదేశాలతో మాజీ మంత్రి, వైకాపా నేత విడదల రజని తన పాస్‌పోర్ట్‌ను పల్నాడు జిల్లా నరసరావుపేట డీఎస్పీ కార్యాలయంలో అప్పగించారు.
తెదేపా నేత పిల్లి కోటి ఫిర్యాదుతో విడదల రజనీతో పాటు మరికొందరిపై చిలకలూరిపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో నరసరావుపేట డీఎస్పీ కార్యాలయంలో ఆమె పాస్‌పోర్ట్ అప్పగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాలతో ఆదివారం డీఎస్పీ హనుమంతరావుకి తన పాస్‌పోర్ట్‌ను సరెండర్ చేశారు.

## కరీంనగర్ సింహగర్జన సభ@25..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక సభ అయిన కరీంనగర్ సింహగర్జన సభకు 25 ఏళ్లు నిండాయి. ఈ మేరకు అప్పటి పేపర్ క్లిప్పింగ్‌లను ట్యాగ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (ఖు=) ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 2001 మే 17న జరిగిన సింహగర్జన నుంచి ఇటీవలే పూర్తయిన రజతోత్సవ వేడుకల వరకు బీఆర్ఎస్ పార్టీ అదే జోష్‌లో ఉందని అన్నారు. కనుచూపు మేరల్లో అంతా అంధకారం, అన్నీ అపనమ్మకాలు, గత కాలపు గాయాలు.. ధనం బలం లేదు.. రాజకీయ బలగం లేదు. అయినా సింహగర్జన సభకి జనం పోటెత్తిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. తనను కన్నభూమి తెలంగాణ.. ఎందుకిలా గోస పడుతుందన్న ఆవేదన, మాతృభూమిపై గుండెల నిండా పొంగే తెలంగాణ ప్రేమ, రాష్ట్రాన్ని సాధించాలన్న నిండైన పట్టుదల, ప్రజలు అండగా ఉంటారన్న భరోసా.. ఈ నాలుగే ఉద్యమ నాయకుడు కేసీఆర్‌ను నడిపించిన నాలుగు రథ చక్రాలని కేటీఆర్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

## ఖర్బూజా తిని ఐదుగురికి అస్వస్థత.. చికిత్స పొందుతూ 13 ఏళ్ల బాలుడి మృతి

రాయగడ పట్టణం: ఖర్బూజా తిని ఐదుగురు అస్వస్థతకు గురి కాగా, బాధితుల్లో ఓ బాలుడు



చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన ఒడిశాలోని కేంద్రపడ జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు, బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు... పట్టముండేయి సమితి కుపుని గ్రామానికి చెందిన ఐదుగురు కుటుంబ సభ్యులు ఖర్బూజా పండు తిన్నారు. ఆ తరువాత వారందరూ తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో బాధితులను తొలుత కేంద్రపడ ఆసుపత్రిలో చేర్పించి, మెరుగైన చికిత్స కోసం కటక్ ఎస్సీబీ ఆసుపత్రికి తరలించారు. వీరిలో స్వాధీన్ సేనాపతి(13) అనే బాలుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఖర్బూజా తిన్నాకే ఇలా జరిగిందని బాధిత కుటుంబీకుడు మలాయ సేనాపతి ఆరోపించారు. దీనికి స్పష్టమైన కారణాలు ఇంకా తెలియలేదని, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## పెద్దచింతకుంటలో భారీ చోరీ.. 30 తులాల బంగారం.. నగదు అపహరణ

ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ పురపాలిక పరిధిలోని పెద్ద చింతకుంటలో ఆదివారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. చింతకుంటకు చెందిన వలి ఇంటి వెనుక వైపు నుంచి ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి బీరువా పగలగొట్టి అందులో ఉన్న సుమారు 30 తులాల బంగారం, ఒక కేజీ వెండి, లక్ష రూపాయల నగదును దుండగులు ఎత్తుకెళ్లినట్లు కుటుంబీకులు తెలిపారు. ఇటీవలే వలి రెండవ కుమార్తెకు వివాహం జరిపించారు. కొద్దిరోజులకే పుట్టింటికి వచ్చిన కొత్త పెళ్లికూతురు బంగారం కూడా ఆ బీరువాలనే ఉందని, పెద్ద కుమార్తె బంగారం కూడా బీరువాలో పెట్టగా మొత్తం దుండగులు ఎత్తుకెళ్లినట్లు బాధితులు వాపోయారు. పెద్ద కుమార్తె భర్తతో కలిసి సుమారు పది సంవత్సరాల నుండి పుట్టింట్లోనే కాపురం ఉంటుంది. కుటుంబంలోని అందరి బంగారాన్ని బీరువాలో పెట్టి ఇంట్లో నిద్రపోతున్న సమయంలో దుండగులు బీరువాను పగలగొట్టి నగదు, బంగారం, వెండి చోరీ చేశారని బాధితులు వాపోయారు. పోలీసులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు. ఆళ్లగడ్డ పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి పరిశీలించి విచారణ చేపట్టారు.

## రైతు సంక్షేమంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

మొదటిపేజీ తరువాయి

### సాగునీటి విడుదలపై ఆదేశాలు

ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు తగిన నీరు అందేలా ప్రణాళిక రూపొందించాలని సాగునీటి శాఖ అధికారులకు సీఎం సూచించారు. ప్రాజెక్టుల వద్ద నీటి నిల్వల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.

### రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి

రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు.
సమావేశంలో మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ ఆర్డినెన్స్ జారీ

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం సుప్రీంకోర్టులో 92వేల కేసులు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు వేగంగా న్యాయసేవలు అందించాలన్న ఉద్దేశంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. తాజాగా.. రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేయడంతో న్యాయమూర్తుల సంఖ్య పెంపు అమల్లోకి వచ్చింది. న్యాయమూర్తుల సంఖ్య పెంపుతో తలెత్తే అదనపు ఖర్చును భారత సంఘటిత నిధి నుంచి సమకూరుస్తారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీజేఐతో కలిపి 32 మంది న్యాయమూర్తులు సేవలందిస్తున్నారు. రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఏడాది నవంబర్‌లోపు నలుగురు న్యాయమూర్తులు పదవీ విరమణ చేయనున్నారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ ఆర్డినెన్స్ జారీ

మొదటిపేజీ తరువాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఇటీవల భేటీ అయిన కేంద్ర మంత్రివర్గం న్యాయమూర్తుల సంఖ్య పెంపు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఇందుకు అనుగుణంగా బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో 92వేల కేసులు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు వేగంగా న్యాయసేవలు అందించాలన్న ఉద్దేశంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. తాజాగా.. రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేయడంతో న్యాయమూర్తుల సంఖ్య పెంపు అమల్లోకి వచ్చింది. న్యాయమూర్తుల సంఖ్య పెంపుతో తలెత్తే అదనపు ఖర్చును భారత సంఘటిత నిధి నుంచి సమకూరుస్తారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీజేఐతో కలిపి 32 మంది న్యాయమూర్తులు సేవలందిస్తున్నారు. రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఏడాది నవంబర్‌లోపు నలుగురు న్యాయమూర్తులు పదవీ విరమణ చేయనున్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కేంద్రమంత్రి బండి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఎల్బీనగర్ నియోజకవర్గంలో 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ బీఎల్ఏలకు ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడారు."ఒక బాలికకు అన్యాయం జరిగితే ప్రభుత్వం మిన్నకుండిపోయింది. కాంగ్రెస్, భాజపా కలిసి బాలికకు అన్యాయం చేయాలని చూశాయి. కానీ, ఆమెకు న్యాయం జరగాలని నిలబడి పోరాడింది బీఆర్ఎస్ పార్టీయే. బీఆర్ఎస్, అనుబంధ సంఘాల పోరాటం వల్లే బాలికకు కొంత న్యాయం జరిగే పరిస్థితి వచ్చింది. రెండున్నరేళ్లుగా రాష్ట్రంలో పరిస్థితులు మారిపోయాయి. ప్రధానమంత్రి మోదీ 'బేటీ పడావో.. బేటీ బచావో' అంటున్నారు. కేవలం నినాదాలకే పరిమితమైతే న్యాయం జరగదు. కేంద్రమంత్రి కుమారుడిపై లుక్‌ఔట్ నోటీసు ఇచ్చే పరిస్థితి వచ్చింది. బండి సంజయ్‌ను మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయకపోతే విచారణ సరిగా జరగదు. తప్పు చేసిన వ్యక్తిని 9 రోజులు దాచిపెట్టింది, బాధితురాలి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసింది కేంద్రమంత్రే. ఇలాంటి వ్యక్తులు పదవుల్లో కొనసాగడం తెలంగాణకే కాదు.. భారత దేశానికే అవమానకరం" అని కేటీఆర్ అన్నారు.

## ధాన్యం కొనుగోళ్లకు ప్రతి పైసా కేంద్రానిదే: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్లకు ప్రతి పైసా కేంద్రమే ఇస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్రం డబ్బులిస్తున్నా.. రైతుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం ఎందుకు కొనడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. "ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చడం లేదు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదు. ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ధర్నాలు చేస్తున్నారు. ప్రభుత్వమే వారికి సమాధానం చెప్పాలి. మంత్రులు జిల్లాలకు వెళ్లి, ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షించాలి" అని కిషన్‌రెడ్డి మీడియా సమావేశంలో అన్నారు.

## రెండు రోజులు WFH, కార్ పూలింగ్..

మొదటిపేజీ తరువాయి

పశ్చిమాసియాలో సంక్షోభం నెలకొన్న వేళ ఇంధన వాడకాన్ని తగ్గించాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇంధన పొదుపునకు దిల్లీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రైవేట్ కంపెనీలు, సంస్థలు వారంలో రెండు రోజుల వర్క్-ఫ్రమ్-హోమ్ (ఔఖీఎ) విధానాన్ని అమలు చేయాలని, ఆఫీస్ సమయాల్లో మార్పులు చేయాలని, ఉద్యోగులు కార్ పూలింగ్ పద్ధతిని అవలంబించాలని సూచించింది. ఇందుకు సంబంధించి దిల్లీ కార్మికశాఖ ఆదివారం అడ్వైజరీ జారీచేసింది.దేశ రాజధానిలో రోజువారీగా అధిక మొత్తంలో ఇంధన వినియోగానికి ఆఫీస్‌లకు రాకపోకలు సాగించడమే కారణమని దిల్లీ ప్రభుత్వం భావిస్తోంది. ఒకవేళ ఇంటి నుంచే పని చేసుకునే వెసులుబాటు కల్పించడం వల్ల ఇంధన వినియోగాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని తాజా అడ్వైజరీలో పేర్కొంది. ఉద్యోగులు ప్రజా రవాణా వ్యవస్థలను, కార్ పూలింగ్ పద్ధతులను వినియోగించాలని సూచించింది. ఆన్‌లైన్‌లో సమావేశాలు నిర్వహించుకోవడం ద్వారా ప్రయాణ ఖర్చులు తగ్గించుకోవచ్చని సూచించింది.
ఆసుపత్రులతోపాటు ఇతర వైద్య, ఆరోగ్య సంస్థలు, విద్యుత్, నీరు, పారిశుద్ధ్యం, మున్సిపల్ తదితర సర్వీసులు ఈ అడ్వైజరీ పరిధిలో లేవని దిల్లీ కార్మికశాఖ తెలిపింది. మరోవైపు, 'మేరా భారత్, మేరా యోగ్‌దాన్' పేరుతో ఇటీవల ఓ కార్యక్రమాన్ని ప్రారంభించిన దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా.. ప్రైవేటు రంగం కూడా ఈ పొదుపు చర్యలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఇంధన పొదుపు ప్రాముఖ్యతపై ఉద్యోగులకు అవగాహన కల్పించాలని యాజమాన్యాలను కోరారు.

## జూన్ 12 నుంచి వితంతువులకు కొత్త పింఛన్లు: మంత్రి అచ్చెన్నాయుడు

మొదటిపేజీ తరువాయి

త్వరలోనే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం లబ్ధిదారులకు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ వైఫల్యం కారణంగానే రెవెన్యూ సమస్యలు ఉత్పన్నమయ్యాయని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# ప్రజల కష్టాల్లో ముందుండే నాయకుడు మైనంపల్లి హనుమంతరావు

- పేద కుటుంబానికి ఊరటనిచ్చిన మైనంపల్లి -- సీఎం సహాయనిధితో రూ.2 లక్షల మంజూరు

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మే 18**

ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతోందని, ఆర్థికంగా వెనుకబడిన వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



అన్నారు.మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మౌలాలి డివిజన్ సాయినాథపురానికి చెందిన చి. లలిత అనారోగ్య కారణాలతో నిమ్స్ పంజాగుట్టలో చికిత్స పొందుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్ ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.2 లక్షల ఎల్ఓసీ పత్రాల చెక్కును లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మైనంపల్లి హనుమంతరావుకు, స్థానిక కాంగ్రెస్ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇంచార్జి లక్ష్మీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ మల్కాజిగిరి బి-బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.కే. శీను, మహిళ బి-బ్లాక్ అధ్యక్షురాలు ఆశ, సంపత్ గౌడ్, ప్రవీణ్, యూసఫ్, చంద్రకాంత్, పార్థు, శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్, లక్ష్మణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కార్యాలయంలో బి ఆర్ఎస్ నాయకులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 18**

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో షంబిపూర్ రాజు కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.. ప్రధానంగా బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు మరియు ఎస్ ఐ ఆర్ తో గుర్తింపు ఉన్న ఓట్లను కూడా తొలగించడంతో ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండి వారికి అవగాహన కల్పించాలని ...అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం



చేస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రజలకు వివరించాలని, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఉన్నప్పుడు రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాము.. వ్యవసాయం, పారిశ్రామిక, ఐటి, శాంతిభద్రతలు అన్ని రంగాల్లో కూడా తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శమైందని.. కానీ నేడు ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయి వారి బ్రతుకులు అగమ్య గోచరమవుతున్నాయని... దేశంలో ఎక్కడా లేనటువంటి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ,రైతుబంధు, రైతు బీమా, మిషన్ భగీరథ వంటి పథకాలు కెసిఆర్ ఆలోచనలోంచి పుట్టినవే అని.. ఈ పథకాలనే దేశం ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళుతోందని.. మళ్లీ కేసీఆర్ ని ముఖ్యమంత్రిని చేసుకుంటే ప్రజలకు ఉపయోగపడే అనేక సంక్షేమ .అభివృద్ధి పథకాలతో ముందుకు వెళతామని పిలుపునిచ్చారు.

# ఇందిరానగర్‌లో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ సేవలు

- కళ్ల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం: సర్పంచ్ అంబాల రాజ్‌కుమార్

**ఎల్కతుర్తి మే 17(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ అంబాల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో సుమారు 200 మంది గ్రామస్థులకు వైద్య బృందం కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించింది. కంటి



సమస్యలు ఉన్నవారికి తదుపరి చికిత్సపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంబాల రాజ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కంటి చూపు మనిషికి అత్యంత విలువైన వరమని, ప్రతి ఒక్కరూ కళ్ల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సమయానికి కంటి పరీక్షలు చేయించుకుంటే అనేక కంటి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా మధుమేహం, రక్తపోటు ఉన్నవారు తరచూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ మేనేజర్ అనిశెట్టి చేతన్ కుమార్, ఏఆర్ టెక్నీషియన్ వినయ్, ఆప్తమెట్రిస్ట్ ప్రశాంతి, గ్రామస్తులు కోరే రవీందర్, సాత్తూరి నరేష్, సందెల నరేష్, బొంకురి రాజీవ్ గాంధీ, తాడూరి సదానందం, కడారి దాస్, సాత్తూరి ఐలయ్య, గద్దల సంపత్, కోరే శ్రీనివాస్, కడారి దేవయ్య, గొర్రె కిరణ్, నక్క బింరాజ్, భోగం తిరుపతి, భోగం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్

**ఎల్కతుర్తి మే 17(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంలో నిర్వహించిన సి పి ఐ పార్టీ కార్యమంలో పేదలు, సామాన్య ప్రజలపై కేంద్ర ప్రభుత్వం భారాలు మోపుతూ పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి విమర్శించారు. మరోవైపు కార్పొరేట్ రంగానికి, పెద్ద పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తూ, నిత్యావసర వస్తువుల ధరలు మరింత పెరిగే పరిస్థితులను సృష్టిస్తోందన్నారు. పెరిగిన ధరల ప్రభావం సామాన్య



ప్రజల జీవనంపై తీవ్రంగా పడుతోందని తెలిపారు. ఇటీవల ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు చమురు ధరలు పెరిగినా కూడా డీజిల్, పెట్రోల్, గ్యాస్, సిఎన్‌జీ ధరలను పెంచబోమని ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభల్లో ప్రజలకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఎన్నికలు ముగిసిన వెంటనే గుంటనక్కలలా వేచి చూసి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచడం శోచనీయమని మండిపడ్డారు. ప్రజలపై అదనపు భారాలు మోపకుండా వెంటనే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు, మండల కార్యదర్శి శనిగరపు రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శి మర్రి విజయ్, తండ ముండయ్య, చంద్రమౌళి, మోహన్‌రెడ్డి, సర్పంచ్ కర్రె లక్ష్మి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా ప్రశంసాపత్రం

- అందుకున్న దామెర బాలికల పాఠశాల విద్యార్థిని సిరి

**ఎల్కతుర్తి మే 17 (జనసముద్రం)**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక, విద్యా వారోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన విద్యా విజయోత్సవం కార్యక్రమంలో ఎల్కతుర్తి మండలంలో పదవ తరగతి ఫలితాల్లో తృతీయ స్థానం సాధించిన దామెర బాలికల పాఠశాల విద్యార్థిని సిరిని జిల్లా విద్యాధికారి ఎల్ గిరిరాజ్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థిని సిరికి శాలువా కప్పి, జ్ఞాపికతో పాటు ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు. ప్రభుత్వ పాఠశాల



విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత ఫలితాలు సాధించవచ్చని ఈ విజయాలు నిరూపిస్తున్నాయని జిల్లా విద్యాధికారి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించి మరింత మంచి స్థాయికి చేరుకోవాలని విద్యార్థినిని ఆశీర్వదించారు. దామెర బాలికల పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సిరి సాధించిన విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే ప్రతిభ చాటగలరని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి జిల్లా స్థాయిలో సన్మానించడం మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. విద్యార్థిని సిరి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ లో మండల టాపర్లు దగ్గు కావ్యశ్రీ, అల్లా వైష్ణవి లకు ఘన సన్మానం

- విద్యా విజయోత్సవంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు ప్రశంసలు
- జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్ గిరిరాజ్ గౌడ్ ప్రశంసలు

**ఎల్కతుర్తి మే 17(జనసముద్రం)**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక, విద్యా వారోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన విద్యా విజయోత్సవం కార్యక్రమంలో ఎల్కతుర్తి మండలంలో పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను ఘనంగా సత్కరించారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం





సాధించిన దగ్గు కావ్యశ్రీ, ద్వితీయ స్థానం సాధించిన ఆళ్ల వైష్ణవిలకు గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్ గిరిరాజ్ గౌడ్ శాలువా, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు. అనంతరం గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత, ఉపసర్పంచ్ అంబాల అనిల్ కుమార్ విద్యార్థినులను ప్రత్యేకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొనగంటి శ్వేత మాట్లాడుతూ కావ్యశ్రీ, వైష్ణవిలు గ్రామానికి గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో కూడా క్రమశిక్షణ, పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా కృషితో ఉన్నత ఫలితాలు సాధించగలరని ఈ విద్యార్థినులు నిరూపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు వెంకట సుహాసిని, పద్మలత, అఖిల తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి 2వ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి





**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**

మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్ 6వ డివిజన్ లో ఘట్కేసర్ గ్రామ బొడ్రాయి 2వ వార్షికోత్సవంలో పాల్గొని పూజలు చేసిన మాజీ మంత్రి,మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి,ఘట్కేసర్ రైతు సహకార సంఘం మాజీ చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్,డొంకిని బిక్షపతి గౌడ్,జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీటీసీ మేకల నర్సింగ్ రావు,మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకటరెడ్డి,కొమ్మ గోని రమాదేవి మహిపాల్ గౌడ్,బండారి ఆంజనేయులు గౌడ్,మాజీ కో ఆప్షన్ సభ్యురాలు పల్లె అరుణ,నాయకులు రెడ్యా నాయక్,రమేష్,శ్రీనివాస్ రెడ్డి,బద్దం జగన్మోహన్ రెడ్డిసయ్యద్ అబ్దుల్ ఆజీజ్ అను బాయ్,పల్లె విజయ్ గౌడ్,మందాడి శ్రీనివాస్ రెడ్డి,బొంత సుధాకర్,రొడ్డ యాదగిరి,భోగ అర్జున్,ఎర్రోళ్ల సత్తి,ఎండి నజీర్,ఎం ఏ ఖలీల్,రాధాకృష్ణా రెడ్డి,వరికుప్పల లింగస్వామి, రఘు,అబ్బగోని నాగరాజు గౌడ్,పల్లె సంజయ్ గౌడ్, మల్లికార్జున్, వెంకటేశ్వర్లు చారి,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఎండి.సిరాజ్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలు





- పదవ తరగతి టాపర్లకు ఘన సన్మానం
- సత్కరించిన సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్

**ఎల్కతుర్తి, మే 17 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సందర్భంగా వల్లభాపురం పాఠశాలలో విజయోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాలలో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన డి. కావ్యశ్రీ, ద్వితీయ స్థానం పొందిన ఎ. వైష్ణవి విద్యార్థినులను గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్, ఉప సర్పంచ్ అంబాల అనిల్ కుమార్ ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినుల ప్రతిభ పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల విజయాల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. టాపర్ల విజయాన్ని అందరూ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# బొడ్రాయికి ప్రత్యేక బోనం సమర్పించిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**

మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ డివిజన్ లో బొడ్రాయి పండుగ రెండవ వార్షికోత్సవం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి బొడ్రాయికి ప్రత్యేక బోనం సమర్పించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ...ముందుగా పట్టణ ప్రజలకు బొడ్రాయి పండుగ శుభాకాంక్షలు తెలిపుతూ పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో



సుఖసంతోషాలతో ఉండలాని కోరుకున్నారు.

# మహిళా సంఘాల ఆధ్వర్యంలో సర్పంచ్, వార్డు సభ్యులకు ఘన సన్మానం





- గ్రామ అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు

**పెద్దవీడు గ్రామం జనసముద్రం న్యూస్), మే 17:**

షాబాద్ మండలం రంగారెడ్డి జిల్లా
గ్రామస్తుల చిరకాల కోరికను నెరవేరుస్తూ, అతి త్వరలోనే నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినందుకు గాను స్థానిక మహిళా సంఘాల సభ్యులు సర్పంచ్ మరియు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ.. భవన నిర్మాణాన్ని త్వరాగ పూర్తి చేసి తమకు అప్పగించేందుకు కృషి చేసిన ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ భవనం అందుబాటులోకి రావడం వల్ల మహిళా సంఘాల సమావేశాలకు, ఇతర సామాజిక కార్యక్రమాలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వారు ఆనందం వ్యక్తం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య

చైర్ పర్సన్ సరిత గారికి శుభాకాంక్షలు తెలియజేసిన కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కార్యదర్శి శివప్రసాద్ కురుమ తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య (౧+టాణ+జఖీూ) చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి కె. సరిత తిరుపతయ్య గారిని ఈరోజు ఉదయం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేసిన కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కార్యదర్శి వార్డు సభ్యులు కొంగళ్ళ శివప్రసాద్ కురుమఈ సందర్భంగా పదవీకాలంలో సంస్థ అభివృద్ధి, సంక్షేమానికి విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ నాయకులు వంగూర్ శివకుమార్ మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు



# దండేపల్లిలో సర్వేనెం 439 పంజరాయి భూములపై లబ్ధిదారుల సమావేశం

- అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం
- 33 ఏళ్లుగా భూమి మోకాలు చూపలేదని గ్రామస్తుల ఆవేదన
- భూ భారతి కింద పట్టాలు ఇవ్వాలని లబ్ధిదారుల డిమాండ్
- రైతుబంధు, రైతు బీమా వర్తింపజేయాలని విజ్ఞప్తి
- 260 కుటుంబాలకు న్యాయం చేయాలని కమిటీ అధ్యక్షుడు కామెర లక్ష్మణ్ డిమాండ్
- పాస్ పుస్తకాలు ఉన్నా భూముల



- గుర్తింపు లేదని బాధితుల వాపోయింపు

**ఎల్కతుర్తి మే 17 (జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని దండేపల్లి గ్రామంలో సర్వేనెం 439 పంచరాయి భూముల సమస్యపై మంగళవారం సమావేశం నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడు కామెర లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామస్తులు తమ పట్టాదారు పాసుపుస్తకాలను తీసుకుని పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ 1993 సంవత్సరంలో భూ పంపిణీ జరిగినప్పటి నుంచి ఇప్పటి వరకు తమకు భూముల స్థలాలను స్పష్టంగా చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కమిటీ అధ్యక్షుడు కామెర లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 15 గుంటల చొప్పున మొత్తం 260 కుటుంబాలకు పాస్ పుస్తకాలు, ప్రాథమిక పట్టాదారు పత్రాలు అందజేసినట్లు తెలిపారు. భూ పంపిణీ సమయంలో అప్పటి ఎంసీ షాపీన్ కొంతమందికి మాత్రమే భూమి మోకాలు చూపించారని, అనంతరం మాచర్ల నారాయణతో వివాదం తలెత్తడంతో ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. తర్వాత అమ్మదాసు అనే ఎంసీ కొంతమందికి భూమి మోకాలు చూపించినప్పటికీ, ఆయన మరణంతో మిగతా లబ్ధిదారులకు భూముల గుర్తింపు పూర్తి కాలేదని తెలిపారు. గత 20 రోజులుగా అధికారులకు దరఖాస్తులు అందజేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిగిలిన లబ్ధిదారులకు భూమి మోకాలు చూపించి, భూ భారతి కింద పట్టాలు మంజూరు చేయడంతో పాటు రైతుబంధు, రైతు బీమా పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గడ్డం సంధ్య, గడ్డం పూలమ్మ, గుంటి బతుకమ్మ, జూపాక కొమురయ్య, ఎలికటి శోభా, గడ్డం సత్తెమ్మ, ఇలవేన ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సురారం ప్రీమియర్ లీగ్ విజేత కెఎన్ఆర్ కింగ్స్



**జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, మే 17, మెదక్ జిల్లా**
చిన్నశంకరంపేట మండలం సూరారం గ్రామం లో గత ఆదివారం నిర్వహించిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ 26రోజుల పాటు కొనసాగాగ ఆదివారం తో ముగిసింది. క్రికెట్ ప్రీమియర్ లీగ్ లో పది టీములు పాల్గొనగా ఫైనల్ కు కేన్ఆర్ కింగ్స్, అర్ డి యం, చేరుకున్నాయి. కేన్ఆర్ విజేతగా నిలువగా గెలిచిన జెట్టుకు రూ.60,000 రూపాయల నగదు ఆర్గనైజర్ సిద్దు అందించారు. కెన్అర్ కింగ్స్ కెప్టెన్ సందీప్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ధృఢత్వానికి దోహతపడతాయని అన్నారు. యువత చేడుదరులకు వెళ్లకుండా దూరంగా ఉండాలని క్రీడల్లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగరాజు, రుద్రారం సర్పంచ్ నవీన్ ఆర్గనైజర్స్ కుమార్, సిద్దు, నవీన్, రాహుల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ జే గ్రామంలో హైబ్రిడ్ జొన్న సొప్ప దగ్ధం

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ప్రతినిధి గ్రామంలో**



ఖానాపూర్ నియోజకవర్గం ఉట్నూరు మండలం, నర్సాపూర్ జే గ్రామానికి చెందిన గేడం జూగాదిరావు పంట పొలంలో రబి పంటగా హైబ్రిడ్ జొన్న చొప్ప చెనంత కాలిపోయింది. ఆదివారం అందాజ మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు అకాల అగ్నికి రవి పంట హైబ్రిడ్ జొన్న చోప్ప చేను దగ్ధమైపోయిందన్నారు. వారు మాట్లాడుతూ ఆరు గాలం కష్టపడిన శ్రమ అకస్మాత్తుకంగా అగ్నికి పంట చెను బూడిదని తెలిపారు. ఎడ్లకు ఆవులకు పశుగ్రశం లేకుండా అయిపోయిందని, అదేవిధంగా పంట చేనులో ఉన్న పైపులు అగ్నికి కాలిపోయాయని జుగాదిరావు వాపోయారు. దగ్ధ అయినా హైబ్రిడ్ జొన్న చోప్ప చేను కు నష్టపరిహారం అందించాలని జుగాదిరావు ప్రభుత్వాన్ని కోరారు.

# శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి సన్నిధిలో ఘనంగా 'విశ్వహిత బాలవికాస్' విద్యార్థుల అద్భుత ప్రదర్శన మరియు సామూహిక పఠనం





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 17:**
కొత్త మాధవరం సాంస్కృతిక విలువలను, సనాతన ధర్మాన్ని భావితరాలకు అందించడమే లక్ష్యంగా సాగుతోన్న 'విశ్వహిత బాలవికాస్' వేసవి శిబిరంలో భాగంగా ఆదివారం సాయంత్రం శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో విద్యార్థులు ప్రదర్శించిన అద్భుత సాంస్కృతిక ప్రదర్శనలు మరియు సామూహిక పఠన కార్యక్రమం భక్తులను, స్థానిక ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.
ఈ కార్యక్రమాన్ని విశ్వహిత బాలవికాస్ గురువులు శ్రీమతి రూప కృష్ణ మరియు శ్రీ భీమిశెట్టి వెంకటసుబ్బయ్య గారు, అలాగే నిర్వహణ బృందం సభ్యులు అయిన బోగా శ్రీహరి రామకృష్ణ, బోగా గీత దేవి, కటబట్టిన వెంకటేశ్వర్లు, జొన్నదుల సుబ్బారాయుడు, మరియు మేరువ శ్రీహరి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా, క్రమశిక్షణతో కూడిన వాతావరణంలో నిర్వహించారు. నిర్దేశిత సాంప్రదాయ దుస్తులలో హాజరైన బాలవికాస్ విద్యార్థులు ఒకే స్వరంతో చేసిన శ్లోకాలు, స్తోత్రాల సామూహిక పఠనం ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక ప్రకంపనలను సృష్టించింది.
కార్యక్రమ ముఖ్యాంశాలు:
మార్గదర్శకుల సమక్షంలో ప్రదర్శనలు: ప్రముఖులు మరియు మార్గ నిర్దేశకులు అయిన బోగా వెంకటసుబ్బయ్య, పుత్త నరసయ్య, గౌడ వెంకట రంగయ్య, మరియు ఆలయ కమిటీ సభ్యుల దిశా నిర్దేశంలో, శిక్షకులు రూపకృష్ణ, భీమిశెట్టి వెంకట సుబ్బయ్యల ప్రత్యక్ష పర్యవేక్షణలో విద్యార్థులు ఈ ప్రదర్శనలు ఇచ్చారు. శిబిరంలో తాము నేర్చుకున్న భక్తి శ్లోకాలు, నైతిక విలువలతో కూడిన పద్యాలను పిల్లలు స్పష్టమైన ఉచ్చారణతో పఠించి వీక్షకులను మంత్రముగ్ధులను చేశారు.
డిజిటల్ మరియు డ్రోన్ కవరేజ్: ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించలేని భక్తులు మరియు తల్లిదండ్రుల కోసం "బాల వికాస్ అధికారిక యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ కార్యక్రమానికి 'శ్రీను స్టూడియోస్' వారు డ్రోన్ కెమెరాల ద్వారా దృశ్యాలను అత్యంత మనోహరంగా చిత్రీకరించి సహకరించారు.
ఉచిత శిక్షణ - స్వచ్ఛంద సహకారం: ఈ వేసవి శిబిరాన్ని పిల్లల భవిష్యత్తు కోసం పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి 'రాజేష్ టెంట్ హౌస్' వారు కార్పెట్ల సౌకర్యాన్ని కల్పించగా, గ్రామ ప్రజలు తమ వంతుగా తగిన సాయాన్ని అందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు శతకోటి వందనాలు తెలియజేశారు.
కృతజ్ఞతలు: ఈ వేసవి శిబిరం మరియు నిన్నటి ప్రదర్శన ఇంతటి ఘన విజయం సాధించడానికి పగలు, రాత్రి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, మరియు కొత్త మాధవరం గ్రామ ప్రజలకు నిర్వహణ బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది.
కార్యక్రమం ముగింపులో, పిల్లల అసాధారణ ప్రతిభను చూసి స్థానిక పెద్దలు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. నేటి డిజిటల్ యుగంలో పిల్లలను ఫోన్లకు దూరం చేసి, ఇటువంటి సాంస్కృతిక, ఆధ్యాత్మిక శిక్షణ ఇవ్వడం ఎంతో అభినందనీయమని విశ్వహిత బాలవికాస్ టీమ్‌ను, గురువులను గ్రామస్తులు ముక్తకంఠంతో కొనియాడారు.
- విశ్వహిత బాలవికాస్ టీమ్

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి



**జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, మే 17, మెదక్ జిల్లా**
చిన్న శంకరంపేట్ మండలం శాలిపేట గ్రామానికి చెందిన ఉప్పరి దుర్గయ్యా అనారోగ్యం తో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి తరుపున వారి కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసరు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సాయం పోచయ్య, వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, వార్డు సభ్యులు బాల్యాల రాజు, ఆంజనేయులు, దండు శ్యాములు, దసరము మల్లేశం, మళ్ళకొల్ల మల్లయ్య, శ్రీనివాస్ గౌడ్, మలే యాదగిరి, బందారు యాదగిరి బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు తదితరుకు పాల్గొన్నారు.

# కెమిస్టుల మనుగడకు ముప్పు.. మా హక్కుల కోసం మా పోరాటం..!

- భారత్ కెమిస్టుల సమ్మె
- దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్‌కు పిలుపు



**ఎల్కతుర్తి, మే 17:(జనసముద్రం)**
ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (ఎ ఐ వో సి డి)పిలుపు మేరకు ఈ నెల 20వ తేదీ బుధవారం దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ కానున్నాయి. కెమిస్టుల ఉనికి, హక్కులు, భవిష్యత్తు పరిరక్షణ కోసం ఈ సమ్మె చేపడుతున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. ప్రతి మెడికల్ షాప్ యజమాని, సిబ్బంది సమ్మెకు పూర్తి స్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. "కెమిస్టు బలగం -- దేశ బలం" అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆన్లైన్ ద్వారా మందుల అక్రమ అమ్మకాలు, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లు, నకిలీ మందుల విక్రయాలు పెరుగుతున్న నేపథ్యంలో చిన్న కెమిస్టుల మనుగడ ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే జిఎస్ఆర్ 220 నిబంధనల కారణంగా రోగులు, చిన్న వ్యాపారులకు కలుగుతున్న ఇబ్బందులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని, అయితే కెమిస్టుల హక్కుల పరిరక్షణ కోసం ఈ పోరాటం అవసరమని పేర్కొన్నారు. "మన వృత్తి -- మన హక్కు -- మన భవిష్యత్తు" అనే నినాదంతో ప్రతి కెమిస్టు సోదరుడు, సోదరీమణులు మే 20న జరిగే బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని సంఘ ప్రతినిధులు కోరారు.

# వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి కళ్యాణోత్సవం



**నెల్లూరు, మే 17, జనసముద్రం జిల్లా ప్రతినిధి**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లో వెలసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన బుచ్చిరెడ్డిపాలెంమండలంలోని జొన్నవాడ గ్రామంలో పినాకిని నది తీరాన వెలసియున్న శ్రీ మల్లికార్జున సమేత కామాక్షితాయి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా స్వామి అమ్మవార్లకు కళ్యాణాన్ని అశేష జనవాహినిమధ్య శివనామ స్మరణలో కొనసాగింది. ఈ సందర్భంగా ఎదురుకోలా భక్తులను ఎంతగానో ఆ కట్టుకుంది. చైర్మన్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ జొన్నవాడ కామాక్షి తాయి బ్రహ్మోత్సవాలు కనుల విందుగా జరుగుతున్నాయన్నారు. ఈ సంవత్సరం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి. ప్రశాంతి రెడ్డి మన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులకు సహకారంతో ఎన్నడు లేనివిధంగా శ్రీశైలం, శ్రీకాళహస్తి, బెజవాడ కనకదుర్గ ఆలయం నుండి స్వామి అమ్మవార్లకు సారె తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. ఈసారె ప్రతి సంవత్సరం తీసుకువచ్చే విధంగా సహాయ సహకారాలు అందించిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఆలయ ట్రస్ట్ బోర్డ్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. కళ్యాణోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఆలయాలు కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసులు రెడ్డి, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, బుచ్చిరెడ్డిపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసరావు ఎస్ఐ సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలోగట్టి భద్రత ఏర్పాట్లను చేశారు.

# గోనుగుంట్ల వారి పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న గౌతమ్ రెడ్డి





**జనసముద్రం న్యూస్, వెల్దుర్తి మండలం, మే 17;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో ఆదివారం జరిగిన గోనుగుంట్ల మల్లయ్య కుమార్తె పుష్పాలంకరణ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయులు జూలకంటి గౌతమ్ రెడ్డి పాల్గొని చిరంజీవి ని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు గంధం మల్లయ్య ఆధ్వర్యంలో టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు గౌతమ్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య, టీడీపీ సీనియర్ నాయకులు నాదెండ్ల బ్రహ్మయ్య, గోనుగుంట్ల మల్లయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు వజ్రం నాయక్, గోనుగుంట్ల నాగేశ్వరరావు, అశోక్, గోపాల్, మిర్యాల వెంకటేష్, పాటి రామకోటేశ్వరరావు (బుజ్జి) పలువురు టీడీపీ,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిప్పళ్ల సుప్రజకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

- పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపినసుప్రజ

**నరసాపురం మే 17 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**




జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళగిరిలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా నరసాపురానికి చెందిన పిప్పళ్ళ సుప్రజ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రాష్ట్రవ్యాప్తంగా 300కు పైగా ఉద్యమ సభ్యత్వాలు నమోదు చేసిన సాధకులకు ఆహ్వానం అందగా, నరసాపురం నియోజకవర్గం నుంచి ఏకైక మహిళగా పిప్పళ్ళ సుప్రజ ఈ అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ 300కు పైగా ఉద్యమ సభ్యత్వాలు నమోదు చేయడం ద్వారా ఆమె తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ కృషిని గుర్తించిన జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా ఆమెను అభినందించడం విశేషం. రాష్ట్రవ్యాప్తంగా 1600 మంది సాధకులతో నిర్వహించిన ఈ సమావేశంలో ప్రతి కార్యకర్త అనుభవాలను తెలుసుకుంటూ పవన్ కళ్యాణ్ వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పిప్పళ్ళ సుప్రజ మాట్లాడుతూ, "ప్రతి కుటుంబానికి భద్రత, భరోసా కల్పించేలా సభ్యత్వ పథకాన్ని తీసుకొచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్. రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షలకు పైగా సభ్యత్వాలు నమోదు కావడం జనసేనపై ప్రజల విశ్వాసానికి నిదర్శనం" అని కొనియాడారు.

# శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 17 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఆదివారం ఏలూరు వాస్తవ్యులు అబ్బిన సుజాత దంపతులు రూ.1,01,116/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో చెక్కు ద్వారా జమ చేశారు. దేవస్థానం ఏఈవో మెట్టపల్లి దుర్గారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# పరిష్కార వేదికల ద్వారా ద్వారావచ్చిన ఫిర్యాదుల ఆధారంగా హోటల్లో తనిఖీ

**నెల్లూరు, మే 17, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రజా ఫిర్యాదుల మరియు పరిష్కార వేదిక లో అందిన ఫిర్యాదుల మేరకు నెల్లూరు నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార భద్రతా ప్రమాణాల అమలు, తూకాలు మరియు కొలతల ఖచ్చితత్వం, కమర్షియల్ గ్యాస్ వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, సివిల్ సప్లైస్ శాఖ మరియు లీగల్ మెట్రాలజీ శాఖ మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి సంయుక్త తనిఖీలు నిర్వహించబడినవి.

ఈ సంయుక్త తనిఖీలలో హోటళ్లు మరియు రెస్టారెంట్లలో ఉపయోగిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, గడువు తేదీలు, నిల్వ విధానాలు, వంటశాలల పరిశుభ్రత, త్రాగునీటి సదుపాయాలు, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలను పరిశీలించారు. అలాగే వినియోగదారులకు అందజేస్తున్న ఆహార పదార్థాలు ఆహార భద్రత మరియు ప్రమాణాల నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు.

సివిల్ సప్లైస్ శాఖ అధికారులు, హోటళ్లు మరియు రెస్టారెంట్లలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు వాడుతున్నారా లేదా అని తనిఖీ చేశారు. లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు వాడుతున్న ఎలక్ట్రానిక్ తూకపు యంత్రాలు మరియు కొలత పరికరాల ఖచ్చితత్వాన్ని పరిశీలించి, సంబంధిత ధృవీకరణ ముద్రలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని నిర్ధారించి , అందులో ముద్రలేని కటాలను గుర్తించి మూడు కేసులను నమోదు చేసినారు.

తనిఖీల సందర్భంగా పలు సంస్థలలో లైసెన్సులు, నమోదు ధృవపత్రాలు, ముడి పదార్థాల కొనుగోలు బిల్లులు మరియు నిర్వహణ రికార్డులను పరిశీలించారు. లోపాలు గుర్తించిన చోట్ల సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేయడంతో పాటు, తక్షణ సవరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు మనుబోలు లోని ఒక ధాబా నందు ఎక్సపైరీ కాబడిన టూటీ ఫ్రూటీ బొప్పాయి ముక్కల ప్యాకెట్లను గుర్తించి కేసు నమోదు చేసినారు. నెల్లూరు నేషనల్ హైవే వెంబడి కల ధాబా నందు ఏ విధమైన తయారీ తేదీ మరియు ఎక్సపైరీ తేదీ లేని మరియు ఫ్రిజ్ లో నిల్వఉంచబడిన చేపలు , రొయ్యలు, కంజులు మరియు బేబీ కార్న్ ప్యాకెట్లను గుర్తించి పది కేజీల ప్యాకెట్లను ధ్వంసం చేసినారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులలో ఏ విధమైన ఆహార పదార్థములను ఉంచి ఫ్రిజ్ లలో నిల్వచేయరాదని ఆదేశించియున్నారు. వివిధ డాబాలు రెస్టారెంట్లలో వంట గదులు అపరిశుభ్రముగా ఉండటం గుర్తించి మూడు దాబాలకు ఇంప్రూవ్మెంట్ నోటీసులు జారీచేసినారు. ముఖ్యముగా వంట గదులలో ఫ్లోరింగ్, సీలింగ్, గోడలు పరిశుభ్రముగా ఉండునట్లు ఆదేశించారు.





ప్రతి దినము హోటల్ నందు వ్యాపారము ముగిసిన పిదప, హోటల్ ఇంచార్జ్ తమ సిబ్బంది చేత వంటగది, డైనింగ్ ఏరియా మరియు పరిసరాలను పూర్తిగా శుభ్రపరచుకోవలసినదిగా ఆదేశించడమైనది. అదే విధముగా ప్రభుత్వం వారిచే ఆమోదించబడిన గుర్తింపు పొందిన పెస్ట్ కంట్రోల్ సంస్థల చేత వారానికి ఒక సారి పూర్తి స్థాయిలో తమ హోటల్ ప్రాంగణము మొత్తం పెస్ట్ కంట్రోల్ చేయించవలసినదిగా ఆదేశించడమైనది. ప్రతి దినము వంటశాలలు శుభ్రముగా ఈగలు, ఎలుకలు, పురుగులు వంట ప్రదేశములో లేకుండా చూసుకోవాలి. లైసెన్స్ ఉన్న పెస్ట్ కంట్రోల్ సేవల్ని ఉపయోగించాలి మరియు రికార్డు మెయింటైన్ చేయాలి.

ఆహార ప్రాంగణము మరియు రూపకల్పన :
ఆహార తయారీ ప్రదేశం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ధూళి, చెత్త మొదలైనవాటిని తొలగించిన స్థితిలో ఉండాలి. నేలలు, గోడలు మరియు పైకప్పులు శుభ్రంగా మరియు హైజీనిక్‌గా ఉంచాలి, నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ సదుపాయము సక్రమముగా ఉండాలి, ఫ్లై క్యాచర్స్, నెట్లూ, డోర్ క్లోజర్స్ ఏర్పాటు చేయాలి.

పరికరాలు మరియు కంటైనర్లు:
పరికరాలు తుప్పు లేకుండా, నాన్‌టాక్సిక్, శుభ్రపరచదగినవి మరియు ఫుడ్ గ్రేడ్ మెటీరియల్‌తో తయారైనవిగా ఉండాలి. వంట పరికరాలను శుభ్రంగా ఉంచాలి.

నీటి సరఫరా:
కేవలం శుభ్రమైన మరియు తాగదగిన నీరు మాత్రమే ఆహార తయారీకి మరియు తాగడానికి వాడాలి.

ఆహార తయారీ:
ఆహారం శుభ్రమైన మరియు హైజీనిక్ పరిస్థితుల్లో మాత్రమే తయారుచేయాలి. భద్రతతో కూడిన ముడి పదార్థాలు మాత్రమే వాడాలి. ఆహారం కలుషితానికి గురికాకుండా కాపాడాలి. ఆహారాన్ని పూర్తిగా ఉడికించాలి.

ఆహార నిల్వ:
ముడి ఆహార పదార్థాలు మరియు వండిన ఆహారాన్ని వేర్వేరుగా ఉంచాలి. నిల్వ ప్రదేశం శుభ్రంగా, పొడిగా మరియు పురుగుల నుంచి రక్షణ కలిగినదిగా ఉండాలి. మూత ఉన్న పాత్రలలో ఆహారం నిల్వ ఉంచాలి. వేడి పదార్థాలను తయారు చేసిన పిదప 60 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత తక్కువ కాకుండా వినియోగదారులకు వడ్డించాలి. దీనికిగాను తగిన ఏర్పాట్లను చేసుకోవాలి. చల్లని ఆహార ప్రదార్థములను తగు శీతలీకరణ ఉష్ణోగ్రతలో వినియోగదారులకు అందించాలి.

సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత:
ఆహార కార్మికులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి. శుభ్రమైన యూనిఫామ్, గ్లోవ్స్, తలకప్పు ధరించాలి మరియు సబ్బుతో చేతులు కడుకునే సదుపాయాన్ని కల్పించాలి.

వ్యర్థాల పారవేత:
మూత కలిగిన డస్ట్ బిన్స్ మాత్రమే ఉపయోగించాలి. చెత్తను క్రమం తప్పకుండా మరియు సురక్షితంగా పారవేయాలి.

రికార్డుల నిర్వహణ:
ముడి పదార్థాలు, సరఫరాదారులు, శుభ్రపరిచే షెడ్యూల్స్ వంటి విషయాల రికార్డులు నిర్వహించాలి.

లైసెన్స్ :
ఎస్ ఎస్లైసెన్స్ ను హోటల్ నందు స్పష్టంగా ప్రదర్శించాలి. సిబ్బందికి ఫుడ్ సేఫ్టీ శిక్షణ అందించాలి. వినియోగదారుల ఫిర్యాదుల పుస్తకము ఉంచాలి మరియు స్పందించాలి.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజలకు సురక్షితమైన మరియు నాణ్యమైన ఆహారం అందించడం ప్రతి ఆహార వ్యాపార సంస్థ యొక్క బాధ్యత అని పేర్కొన్నారు. ఆహార భద్రత, వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం ఇటువంటి సంయుక్త తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు నాణ్యతలేని లేదా అనుమానాస్పద ఆహార పదార్థాలు గమనించినట్లయితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

ఈ తనిఖీలలో ఆహార భద్రత శాఖ తరపున అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జి. వెంకటేశ్వర రావు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ డా. డి. నీరజ, తూనికలు కొలతల శాఖ తరపున లీగల్ మెట్రోలాజి ఇన్స్పెక్టర్ రియాజ్ మరియు సివిల్ సాప్లైస్ శాఖ తరపున డిప్యూటీ తహసీల్దార్ అబ్దుల్ పాల్గొన్నారు.

# కుక్కునూరు మండల కేంద్రంలో ఘనంగా ముత్యాలమ్మ తల్లి ప్రతిష్ట.



**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు.**

**కుక్కునూరు ది 17 మే 2026. జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**

కుక్కునూరు మండల కేంద్రంలోని సంజయ్ నగర్ కాలనీలో అత్యంత వైభవపేతంగా శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం హిందూ యువత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండి అమ్మవారికి గంగానది స్నానాలు ఆచరించి కాలనీలోని ప్రతి ఇంటి నుండి బోనం తీసుకొని ఊరేగింపుగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో చేరుకోవడం జరిగింది. సాంప్రదాయం ప్రకారం సాంప్రదాయమేల తాళాలతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని తిలకించడానికి ఇతర గ్రామాల నుండి కూడా అధిక సంఖ్యలో భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం అంతా దేవి దేవత మూర్తుల పూజా కార్యక్రమాలతో కోలాహలంగా మారింది.

# ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు కు కృతజ్ఞతలు తెలియజేసిన నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 17;**

ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న 8 రాష్ట్రాల అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారం కోసం ఏపీ ముఖ్యమంత్రి త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసి బాధితులకు 6 నెలల్లో వారు దాచుకున్న డబ్బులు తిరిగి ఇచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు కి మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మరియు రమణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నవులూరి శివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. 6 నెలల్లో బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించటం శుభ పరిణామం అన్నారు. ఈ నిర్ణయం తో అటు బాధితులు ఇటు ఏజెంట్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు అని శివారెడ్డి అన్నారు.



నవులూరి శివారెడ్డి,
జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి.

# పొరుగు రాష్ట్రాల్లో జనసేన పార్టీ బలోపేతనికి కృషి అభినందనీయం

- **ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు**

**మొగల్తూరు మే 17 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనంజయ్**

ఈనెల 15వ తేదీన జనసేన పార్టీ ఉద్యమ ఆత్మీయ సమ్మేళనంలో జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ నిర్వహించిన సమావేశంలో పలువురు జనసేన పార్టీని తెలంగాణ కర్ణాటక ఇతర రాష్ట్రాల్లో కూడా పార్టీని బలోపేతం చేయాలని కోరటం ఆనందదాయకమని రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు మాజీ మంత్రి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. ఆదివారం మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో గంట పది నిమిషాలు పార్టీ తీరుపై



మాట్లాడిన విధి విధానాలు పార్టీని మరింత బలోపేతానికి చేయగలరని అవకాశం ఏర్పడిందని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ కలిసి విధానం పై పవన్ మాట్లాడిన తీరు కార్యకర్తలకు అభిమానులకు నాయకులకు ఎంతో మరింత బాధ్యత పెంచగలిగిందని, కూటమి ప్రభుత్వంలో జన సైనికుడు కు నిజముగా అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని చెప్పడం జరిగిందని సుబ్బారాయుడు గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మూడు పార్టీలు కలిసి పనిచేసే కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు మంచి పరిపాలన అందించాలని ఉద్దేశంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ నాయకులకు అన్యాయం జరిగితే సహించేది లేదని పవన్ పేర్కొన్నారని సుబ్బారాయుడు గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అభివృద్ధి ప్రగతి సాధిస్తూ ముందుకు సాగుతుందని సుబ్బారాయుడు తెలిపారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో జనసేన పార్టీ తరపున పోటీ చేసే అభిమానులకు కార్యకర్తలకు నాయకుల విజయానికి అందరూ సంసిద్ధతగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ద్వారా జనసేన టిడిపి బిజెపి పార్టీలకు చెందిన అభ్యర్థులు గెలుపునకు పనిచేసి కూటమి కూటమి పార్టీ అభ్యర్థుల విజయానికి అందరూ కలిసి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మొగల్తూరు నీటి సంఘం ఉపాధ్యక్షుడు ముక్కు పుల్లయ్య నాయుడు, మాజీ సర్పంచులు కర్రి వీరాస్వామి అడ్డాల సూరిబాబు, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, బర్రె ఏడుకొండలు, దాసరి మాణిక్యాలరావు, దొంగ స్వామి, మెండు రాజేష్, సత్తినేని వెంకట భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి పార్లమెంట్ ధార్మిక పరిషత్ కన్వీనర్‌గా మైలు శ్రీనివాసు నియామకం



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 17 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

భారతీయ జనతా పార్టీ రాజమండ్రి పార్లమెంట్ ధార్మిక పరిషత్ కన్వీనర్‌గా ద్వారకాతిరుమలకు చెందిన మైలు శ్రీనివాసును నియమించారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై పలువురు బీజేపీ ప్రముఖులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మైలు శ్రీనివాసుకు అభినందనలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి ఆయన మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ధార్మిక కార్యక్రమాల నిర్వహణతో పాటు హిందూ ధార్మిక విలువలను ప్రజల్లో మరింత విస్తరించే దిశగా ఆయన సేవలు అందిస్తారని పేర్కొన్నారు.

మైలు శ్రీనివాసు మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. పార్టీ అభివృద్ధి, ధార్మిక సేవా కార్యక్రమాల విస్తరణకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించండి

- **టైలరింగ్ కుట్టు మిషన్ బహుమతి పొందండి**
- **జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి**

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మే 17**

నియోజకవర్గ న్యూస్ ఇంచార్జి పాణ్యం లోకేష్ బాబు

ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం పెద్ద ఊరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె 02 హెచ్ డబ్ల్యు ప్రభుత్వ పాఠశాల పాఠశాల అభివృద్ధికి2006 సంవత్సరము నుండి పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని పాఠశాలలో విద్యార్థులను చేర్పించడం పాఠశాల అవసరాలకు విరాళాలు

విద్యుత్ వైరింగ్ అవసరాలకు విద్యార్థుల స్టిచ్చింగ్ చార్జి అవసరాలకు విద్యార్థుల నోటు పుస్తకాల అవసరాలకు విద్యార్థులకు ఎన్నో రకాల అవసరాలకు అలాగే స్వతంత్ర దినోత్సవం ఆగస్టు 15న గణతంత్ర దినోత్సవం జనవరి 26న



విద్యార్థులకు ఎన్నో రకాల బహుమతులను వారి విద్యార్థులకు అందిస్తూ ఎంతోమంది ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాఠశాల నుండి పదోన్నతులలోనూ బదిలీలలోను ఉపాధ్యాయులు వెళుతున్న ప్రథమ విరాళ దాతగా 2006వ సంవత్సరము నుండి నేటి వరకు కొనసాగుతూ ఊపిరి ఉన్నంతవరకు పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయం వస్తువు రూపంలోనూ విద్యార్థుల నమోదు రూపంలోనూ పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని స్వాతంత్ర దినోత్సవం రోజున బహిరంగంగా గ్రామస్తుల ఎదుట ఉపాధ్యాయుల ఎదుట విద్యార్థుల సమక్షంలో ప్రమాణం ద్వారా తెలిపినట్లు చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి పత్రికల ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు పాఠశాలకు ఊపిరి ఉన్నంతవరకు అండగా విరాళాధాతగా విద్యార్థుల నమోదుకు ముందు ఉంటానని అటవీ ప్రాంతాల్లో ఉన్న పేద విద్యార్థులను తల్లిదండ్రులను ఒప్పించి తల్లిదండ్రులకు ఒక్కో విద్యార్థికి కొంత మొత్తాన్ని విరాళంగా అందిస్తూ ఆ కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందిస్తూ విద్యార్థుల నమోదులో ఎనలేని కృషి చేస్తున్నారని గ్రామ పెద్దలు కొట్టం సాగరయ్య, కోటపాటి రామ్మోహన్, కోటపాటి సుబ్రహ్మణ్యం, మడగలం రాజేష్, మాడగలం సుబ్బరామయ్య మడగలం రామయ్య మడగలం శేఖర్ ధారా సుబ్రహ్మణ్యం ధార రాజయ్య ధారా నరసింహులు,

# నరసాపురం లో ఉచిత మెగా వైద్య శిభిరం

**నరసాపురం మే 17 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం పట్టణంలోని టైలర్ హై స్కూల్ గ్రౌండ్ సమీపంలోని జై రాజేంద్ర లయన్స్ క్లబ్‌లో, నరసాపురానికి చెందిన జీవాజీ గోల్డ్ సంస్థ ఆధ్వర్యంలో డా॥ సిరిపురపు యుధిష్టర్ నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు ఘనంగా ప్రారంభించారు. క్యాంపు కు వచ్చిన రోగులకు నేరుగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తెలుగుదేశం పార్టీ నర్సాపురం ఇంచార్జి చేతులు మీదుగా మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ ఉమ్మడి ప"గో జిల్లా డి సి ఎం ఎస్ చైర్మన్ చాగంటి మురళి కృష్ణ (చిన్న), మరియు నాగిడి రాంబాబు తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు పాల్గొన్నారు.





# తెప్పపై విహరించిన స్వామి అమ్మవార్లు

**నెల్లూరు, మే 17, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లోనిబుచ్చిరెడ్డిపాలెం మండలంలోని జొన్నవాడ గ్రామంలో పినాకిని నది తీరాన వెలసియున్న శ్రీ మల్లికార్జున సమేత కామాక్షితాయి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా స్వామి అమ్మవార్లకు చతెప్పోత్సవాన్ని అశేష జనవాహినిమధ్య శివనామ స్మరణలో పెన్నా నది లో కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన టపాకాయలు భక్తులను ఎంతగానో ఆ కట్టుకుంది.

వాయిస్ : బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని జొన్నవాడ గ్రామంలో పినాకిని నది తీరాన వెలసియున్న శ్రీ మల్లికార్జున సమేత కామాక్షితాయి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా



స్వామి అమ్మవార్లకు తెప్పోత్సవాన్నిఅశేష జనవాహినిమధ్య శివనామ స్మరణలో కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన, గ్రూప్ డాన్స్ యువతను ఉర్రూతలూగించింది. టపాకాయలు భక్తులను ఎంతగానో ఆ కట్టుకుంది. కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసులు రెడ్డి, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, గట్టి భద్రత ఏర్పాట్లను చేశారు.

# 'పెద్ది'.. ఆయన బయోపిక్ కాదు: క్లారిటీ ఇచ్చిన దర్శకుడు



రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కించిన చిత్రం 'పెద్ది'. మల్లయోధుడు కోడి రామ్మూర్తి నాయుడి బయోపిక్‌గా ఇది రూపొందినట్టు ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై దర్శకుడు క్లారిటీ ఇచ్చారు. రామ్మూర్తి బయోపిక్ కాదని స్పష్టం చేసిన ఆయన.. అసలు పెద్ది క్యారెక్టరైజేషన్‌కు స్ఫూర్తి ఎవరన్నదీ చెప్పారు.

"మా ఏరియాలో (తూర్పుగోదావరి జిల్లా) పెద్దిరాజు అనే వ్యక్తి ఉన్నాడు. తాపీ పని చేస్తూనే క్రికెట్, బాస్కెట్ బాల్ బాగా ఆడేవాడు. అతడిది పేద కుటుంబం. ఎవరైనా డబ్బు ఇస్తే వారి తరఫున ఆడేవాడు. అతడిని స్ఫూర్తిగా తీసుకుని, ఫిక్షన్ జోడించి 'పెద్ది' కథను రాశా. చరణ్ నటించిన 'రంగస్థలం' ఈస్ట్ గోదావరి బ్యాక్‌డ్రాప్‌లోనే వచ్చింది. అందుకే ఈ స్టోరీకి విజయనగరం నేపథ్యం తీసుకున్నా. పైగా నాకు ఆ యాస ఇష్టం. ఈ వాతావరణం కథకు పక్కాగా సరిపోతుంది. ఆ ప్రాంతంలో పుట్టిన కోడి రామ్మూర్తి గురించి ఇప్పటి వారికి పెద్దగా తెలియదు. ఫొటో రూపంలోనైనా ఆయన గురించి ఎంతో కొంత చెప్పాలనిపించింది. ఇందులో రామ్మూర్తి ప్రస్తావన వస్తుందంతే. ఆయనకు ఓ శిష్యుడిగా కన్నడ నటుడు శివరాజ్‌కుమార్ నటించారు. శివన్నకు శిష్యుడిగా చరణ్ కనిపిస్తారు" అని తెలిపారు. జూన్ 4న విడుదల కానున్న 'పెద్ది' గురించి బుచ్చిబాబు పంచుకున్న మరికొన్ని విశేషాలివీ..

### 'ఉప్పెన' విడుదలకు ముందే 'పెద్ది' స్టోరీ

"కొవిడ్ టైమ్‌లో నా తొలి సినిమా 'ఉప్పెన'ను నేరుగా ఓటీటీలో విడుదల చేయాలన్న చర్చ జరిగింది. ఏదైనా ఫర్వాలేదు అనుకున్నా. అదే సమయంలో సుకుమార్.. నా తదుపరి ప్రాజెక్టుల గురించి అడిగారు. అప్పుడే 'పెద్ది' పాయింట్ చెప్పా. చాలా కొత్తగా ఉంది.. వెంటనే దీనిపై వర్క్ చేయ్ అని అన్నారు. అలా 'ఉప్పెన' రిలీజ్ కన్నా ముందే పిఠాపురం దత్తాత్రేయ స్వామి ఆలయంలో స్టోరీ రాశా"

### ఖుషి స్థానంలో జాన్వీ

"ఈ సినిమాలో హీరోయిన్‌గా ఖుషి కపూర్‌ని అనుకుని, ఆమెకు కథ చెప్పేందుకు వెళ్లాం. కానీ, ఆమెను చూశాక నా అభిప్రాయం మారింది. ఇందులోని పాత్రకు సరిపోదనిపించింది. ఇదే విషయాన్ని ఖుషి కపూర్ అక్క జాన్వీ కపూర్ చెప్పి, ఆమెను ఎంపిక చేశాం. ఒకరి కోసం వెళ్లి మరొకరిని ఎంపిక చేయడం ఎలా ఉంటుందో అర్థం చేసుకోండి (నవ్వుతూ)" అని అన్నారు.

# 'కాటాలన్' ట్రైలర్ గూస్ బంప్స్..

## ఏనుగు దంతాల మాఫియాపై వైల్డ్ యాక్షన్



మలయాళ నటుడు ఆంటోనీ వర్గీస్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'కాటాలన్'. ఇందులో కబీర్ దుహాన్ సింగ్, సునీల్, దుషార విజయన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'మార్కో' వంటి భారీ యాక్షన్ చిత్రాలను నిర్మించిన క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై షరీఫ్ మహమ్మద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాల్ జార్జ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ మే20న తెలుగులోనూ విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర బృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది. అడవి నేపథ్యంలో సాగే ఈ ట్రైలర్ మొదటి నుంచే ఆసక్తిని రేకెత్తిస్తూ గూస్‌బంప్స్ తెప్పించేలా ఉంది. అడవుల్లో జరుగుతున్న ఏనుగు దంతాల అక్రమ రవాణా అంశాన్ని ప్రధాన కథాంశంగా తీసుకుని ఈ చిత్రాన్ని రూపొందించినట్లు తెలుస్తోంది. ఏనుగుల వేట చుట్టూ అల్లుకున్న ఈ కథ అత్యంత ఉత్కంఠభరితమైన వైల్డ్ యాక్షన్ డ్రామాగా ప్రేక్షకుల ముందుకు రానుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. అధికారం కోసం ఆరాటపడే శక్తులకు వ్యతిరేకంగా హీరో ఎలాంటి భయంకరమైన యుద్ధం చేశాడనేది మెయిన్ పాయింట్? అని ట్రైలర్ బట్టి అర్థమవుతుంది. అలాగే రవి బస్రూర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు మరింత బలం చేకూర్చింది. ముఖ్యంగా ఈ ట్రైలర్‌లో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అంశం ఏమిటంటే.. యూట్యూబ్‌లో ట్రైలర్ చూస్తున్న సమయంలోనే సెట్టింగ్స్‌లోకి వెళ్లి ఆడియో ట్రాక్ మార్చుకునే సదుపాయం కల్పించారు. దీంతో మూడు రకాల సౌండ్ వేరియేషన్లలో ట్రైలర్‌ను ఆస్వాదించే అవకాశం ఉంది. ఇండియన్ సినిమాల్లో ఇలాంటి ఫీచర్ చాలా అరుదుగా కనిపించడంతో, ఇది ఒక వినూత్న ప్రయత్నంగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది.



# బాలయ్య డబుల్ ట్రీట్!

కథానాయకుడు నందమూరి బాలకృష్ణ చేతిలో ప్రస్తుతం రెండు సినిమాలున్నాయి. వీటిలో గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తున్న సినిమా చిత్రీకరణ దశలో ఉండగా.. కొరటాల శివ రూపొందించనున్న సినిమా పూర్వ నిర్మాణ పనుల్లో ఉంది. ఇప్పుడీ రెండు ప్రాజెక్ట్‌ల నుంచి వరుస అప్‌డేట్లు బయటకు రానున్నట్లు తెలుస్తోంది. జూన్ 10న బాలకృష్ణ పుట్టినరోజు. ఈ సందర్భంగా తన 111వ చిత్ర టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేసేందుకు చిత్ర వర్గాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఇక మరోవైపు అదే రోజు కొరటాల సినిమాకి సంబంధించి చిత్రీకరణ విశేషాలతో పాటు కొత్త లుక్ బయటకొచ్చే అవకాశమున్నట్లు తెలిసింది. ఇప్పటికే వీటికి సంబంధించి తెర వెనుక కసరత్తులు మొదలైనట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ రెండు సినిమాల నుంచి అధికారిక ప్రకటనలు వెలువడే అవకాశముంది.



# రాజస్థాన్‌లో 'వృషకర్మ'

నాగచైతన్య కథానాయకుడిగా 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'వృషకర్మ'. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్.బి నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయిక. స్పర్ష్ శ్రీవాస్తవ, జయరామ్, సత్య తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా రాజస్థాన్‌లో ఓ కీలక షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. దీనికి సంబంధించిన వర్కింగ్ స్టిల్స్‌ను చిత్ర వర్గాలు సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నాయి. సినిమాకి ఆకర్షణగా నిలిచే కీలక ఎపిసోడ్స్‌ని ఈ షెడ్యూల్‌లో తెరకెక్కించారని.. రాజభవనాలు, పురాతన శిల్పకళతో అలరారుతున్న అందమైన లొకేషన్లలో చిత్రీకరించిన ఈ సన్నివేశాలు వెండితెరపై ప్రేక్షకుల్ని కనువిందు చేయనున్నాయని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయని.. త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనున్నామని స్పష్టత ఇచ్చారు. మైథలాజికల్ టచ్‌తో సాగే ఈ మిస్టికల్ హారర్ థ్రిల్లర్‌లో నిధి అన్వేషకుడిగా చైతన్య అలరించనున్నారు. ఈ సినిమాకి సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, ఛాయాగ్రహణం: రాగుల్ డి.హెరియన్.

# అందుకే స్క్రిప్ట్ చదవను



నా జీవితంలో స్క్రిప్ట్ రాశాను కానీ, ఎప్పుడూ చదవలేదంటున్నారు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్ ఖాన్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన.. తాను సినిమా స్క్రిప్ట్‌ని వినే విధానం గురించి ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. "నేను స్క్రిప్ట్ వింటాను. ఎందుకంటే నాకొక సమస్య ఉంది. దానిని చదవడం మొదలు పెట్టినప్పుడు మూడో లైన్ చదువుతుంటే నా మనసు అయిదవ లైన్ మీద ఉంటుంది. అందుకే రచయిత లేదా దర్శకుడి నుంచి ఆ స్క్రిప్ట్ వినడానికి ఇష్టపడతాను. అప్పుడు అతను ఎలాంటి సినిమా తీయాలని అనుకుంటున్నాడో చెబుతున్నప్పుడూ.. తన విజన్ ఏంటో నాకు తెలుస్తుంది. అలా కాకుండా నేను స్క్రిప్ట్ చదవడం ప్రారంభిస్తే ఆ సినిమాను ఎలా తీస్తానో అనే దానిపై నా దృష్టంతా మళ్లిపోతుంది. అందులోనూ మళ్లీ నా విజన్ దర్శకరచయితల విజన్‌కు భిన్నంగా ఉంటుంద"ని అన్నారు. 'బాఘీ', 'వీర్', 'దబాంగ్ 3' చిత్రాలలో ప్రధాన పాత్రల్లో నటించడంతోపాటు సల్మాన్ రచయితగానూ పనిచేశారు. సల్మాన్ 'మాతృభూమి' చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.



# స్పెషల్ సాంగ్‌తో నేను రెడీ..

## నర్గీస్ ఫక్రీ ఫస్ట్ లుక్ రిలీజ్

హవీష్ హీరోగా త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'నేను రెడీ'. కోనేరు సత్యనారాయణ, నిఖిలా కోనేరు నిర్మిస్తున్నారు. హవీష్‌కు జంటగా కావ్య థాపర్ నటిస్తోంది. బాలీవుడ్ నటి నర్గీస్ ఫక్రీ కూడా ఈ చిత్రంలో మెరవబోతోందని శనివారం ప్రకటించారు. ఇందులో ఆమె ఓ స్పెషల్ సాంగ్ చేస్తోంది. ఇందుకు సంబంధించి నర్గీస్ ఫక్రీ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. కలర్‌ఫుల్ సెట్స్‌లో రొమాంటిక్ ఫోజ్‌లో నర్గీస్ కనిపిస్తోంది. 'రాక్ స్టార్' మొదలు 'హౌజ్‌ఫుల్ 5' వరకు పలు బాలీవుడ్ చిత్రాల్లో గ్లామరస్ రోల్స్‌లో నటించిన ఆమె.. ఈ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. ఇక వచ్చేవారం ఈ మూవీ ఆడియో రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు. బ్రహ్మానందం, శ్రీలక్ష్మి, వెన్నెల కిషోర్, మురళీ శర్మ, వీటీవి గణేష్, గోపరాజు రమణ, హరితేజ ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు.



# కేన్స్‌లో హ్యూమా సందడి

'టాక్సిక్'తో త్వరలో ప్రేక్షకుల్ని పలకరించడానికి సన్నద్ధమవుతోంది బాలీవుడ్ కథానాయిక హ్యూమా ఖురేషీ. వైవిధ్యమైన కథలతో ప్రయాణం చేసే ఈమె.. తాజాగా ప్రతిష్ఠాత్మక కేన్స్ చిత్రోత్సవాల్లో మెరిసింది. ఇటీవలే ఈ ఫిల్మ్ ఫెస్టివల్ ఫ్రాన్స్‌లో వైభవంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. పలువురు భారతీయ సినీతారలు ఈ వేదికపై సందడి చేస్తుండగా.. హ్యూమా కూడా ఈ చిత్రోత్సవాల్లో అడుగుపెట్టి సినీప్రియుల దృష్టిని ఆకర్షించింది. ఈ వేడుకలో బనారసి చీర కట్టులో కనిపించి.. ఆకట్టుకునే అందంతో ప్రపంచ వేదికపై భారతీయ వారసత్వాన్ని చాటి చెప్పింది హ్యూమా.